

మహిళలకు బహుమతులందజేత

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దివిటిపల్లి గ్రామ డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ నగర్ కాలనీలో శ్రీనన్న యువసేన ఆధ్వర్యంలో సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, నాయకులు నరసింహ రెడ్డి, రామస్వామి, కొత్త గొల్ల రామాంజనేయులు, వెంకటేష్, యాదయ్య, రాములు, సాకలి మల్లేష్ ,మంగలి వీరప్ప, భాస్కర్, శ్రీకాంత్, పాండు, మాధవులు, తిలక్ ,సూరి, దేవేందర్, నాని, శ్రీశైలం, మధు, యాదగిరి, శివరాజ్, రవి, విష్ణు గ్రామ యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండల పరిధిలోని మోత్యాలకుంటా తండా గ్రామ పంచాయతీలోని వాచ్యతాండకు చెందిన నేనావత్ గణేష్(19) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ యువనేత లిచించోడ్ అభిమను రెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించి సంతాపాన్ని ప్రకటించి, అంత్యక్రియలకు 5000/- రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సభావట్ రవినాయక్, మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్, హర్యానాయక్, సతీష్ రాథోడ్, శంకర్ నాయక్, జగన్ నాయక్, హాథిరామ్ నాయక్, నాయకులు, తాండవాసులు,పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఊరట

- బదిలీలు, పదోన్నతులపై ప్రకటన
- పారదర్శకంగా అమలు చేస్తే... 16 వేల మందికి లబ్ధి
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీధర్‌శర్మ



సీనియార్టీ ప్రాతిపధికన తీసుకొచ్చిన జీవో నెంబరు 317 వల్ల జూనియర్లు అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించడానికో లేక ఎమ్మెల్సీ ఎన్నికల సమయో... కాని తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు పదోన్నతులు, బదిలీలను చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఉపాధ్యాయులు, సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇచ్చిన ప్రకటన పారదర్శకంగా అమలు చేస్తే...ఉమ్మడి జిల్లాలో 16 వేల మందికి లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. ముఖ్యంగా జూనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా ఆలస్యం గాకుండా ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

యూటీఎఫ్‌తో పాటు ఉపాధ్యాయ సంఘాలు బదిలీల ప్రక్రియ చేపట్టాలని అనేక ఉద్యమాలు చేపట్టారు. ఆలస్యమైనా అనుకూలమైన ప్రకటన రావడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నా...కొన్ని విమ ర్శలు సైతం వస్తున్నాయి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసంతృప్తులను బుజ్జగించడానికే బదిలీల ప్రకటన చేశారనే విమర్శలు వస్తున్నాయి. అయితే నోటిఫికేషన్ వస్తేనే ప్రభుత్వ ప్రకటనలు నమ్ముతామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రాధాన్యత క్రమంగా ముందు ప్రధా నోపాధ్యాయలను బదిలీ చేసిన తర్వాత స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటీల బదిలీలను చేపడతారు. అయితే 317 జీవోతో ఉపా ధ్యాయులు ఇప్పటికే ప్రభుత్వంపై మండి పడ్డారు. బదిలీల ప్రక్రియతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా 72 పాఠశాలలోనూ బదిలీ ప్రక్రియ జరగనున్నది. సుమారుగా 8 ఏండ్ల నుంచి బదిలీలు, పదోన్నతల్లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాజా ప్రకటనతో

జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు అనేక మంది బదిలీల కోసం ఎదురు చుస్తున్నారు. భార్య,భర్తలు ఇరువురు ఉద్యోగులుగా ఉన్న వారికి ఉపశమనం కల్గుతుందని భావిస్తున్నారు.బదిలీల ప్రక్రియ మొదలైతే... టీచర్ల కొరత తీరుతోంది.బదిలీల ప్రక్రియ మొదలైతే... పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఎదురవుతాయని పలువురు తెలిపారు.పది పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులు గందరగోళంలో పడతారు.ముఖ్యంగా బదిలీలు జరిగితే కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు మద్య అవగహన ఉండదు.వీరిని అర్థం చేసుకునే లోపే పరీక్షలు వస్తాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి బదిలీలు చేపడితే ఆమోదయోగ్యంగా ఉంటుందని తెలిపారు.

ఎన్నికలకోసమే

బదిలీలు,పదోన్నతలు కేవలం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్దిపొందడానికే నంటూ కొందరు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల తరబడి చేస్తున్న పోరాటాలకు స్పందించని ప్రభుత్వం కేవలం ఎన్నికల సమయంలోనే నిర్ణయం తీసుకోవడం పట్ల అనేక అనుమానాలు వస్తున్నాయి.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



ఆలస్యంగా అయినా..బదిలీల ప్రకటన చేయడానికి స్వాగతిస్తున్నాం. ముఖ్యంగ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశాం. ఉపాధ్యా యుల సమస్యలను పరిగ ణలోకి తీసుకొని చేసిన నిర్ణయం సమంజసమే. ముఖ్యంగా పారదర్శంగా నిర్ణయాన్ని అమలు చేయాలి.

ఎం శ్రీధర శర్మ,
నాగర్‌కర్నూల్ జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి,

నిర్ణయం మంచిదే... త్వరగా అమలు చేయాలి



ఆలస్యంగా ప్రకటన చేసినా నిర్ణయాన్ని త్వరిత గతిన అమలు చేయాలి. ఎన్నో ఏండ్ల నుంచి సాగుతున్న బదిలీలకు రాజకీయ గ్రహణం పట్టరాదు. తరగతి గదిలో మేధావులను తయారు చేసే... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికైనా చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి.

జి.జ్యోతి, ఉపాధ్యాయురాలు, నాగర్‌కర్నూల్

'కంటి వెలుగు శిబిరాలలో సౌకర్యాలు కల్పించాలి '



మహబూబ్ నగర్ : ఈనెల 19 నుండి నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి గుర్తించిన కంటి వెలుగు శిబిరాలలో ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఏనుగొండ బస్తీ దౌఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరం లో మాక్ డ్రిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య శిబిరానికి కంటి పరీక్ష కోసం వచ్చే వారు ముందుగా విచారణ, సమాచార సేకరణ టేబుల్ నుండి మొదలుకొని కంటి వెలుగు వైద్యాధికారితో పరీక్ష చేయించుకోనే టేబుల్,యంత్ర పరికరం ద్వారా కంటిచూపు స్థాయిని తెలుసుకోవడం ,అదేవిధంగా సైట్ కు సంబంధించిన అద్దాల ద్వారా వారి కంటిచూపు సామర్థ్యాన్ని పరీక్షించుకోవడం, అనంతరం మందుల చీటీ తీసుకున్న తర్వాత కళ్లద్దాల పంపిణీ వంటి అన్ని టేబుల్ లను తనిఖీ చేయడమే కాకుండా, వైద్య సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్రానికి వచ్చిన ఒకరిద్దరి ఆధార్ కార్డు నంబర్ల ఆధారంగా కంటి వెలుగులో కంటి వైద్య పరీక్షల నిమిత్తం ప్రక్రియను దగ్గరుండి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలలో కంటి పరీక్ష వైద్య శిబిరాలలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ,ఇది పూర్తిగా నిర్వాహకులపై ఆధారపడిందని తెలిపారు. అంతేకాక స్థానిక ప్రజాప్రతినిదులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దీనివల్ల కంటి వెలుగు వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. కంటి వెలుగు పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు వైద్యులు,ఏ ఎన్ ఎం తో సహా ఆశ, అంగన్వాడీ తదితర కార్యకర్తలందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు వైద్య శిబిరాలకు వచ్చే వారు తప్పని సరిగా ఆధార్,సెల్ ఫోన్ నంబర్ తో సహా రావాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ డాక్టర్ ,డాక్టర్ శశికాంత్ ,కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి మోతిలాల్, డాక్టర్ రఫీ పాల్గొన్నారు.

' గొప్ప పరిపాలన దక్షుడు జ్యోతిబాసు '

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



భారత కమ్యూనిస్టు పార్టీ . మార్క్సిస్ట్ నిర్మాతల ఒకరైన సీపీఐ(ఎం) పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించి, బెంగాల్లో 24 ఏండ్లు ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసి గొప్ప పరిపాలన దక్షుడు జ్యోతిబాసు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జ్యోతిబాసు చిత్రపటానికి నివాళులర్పించి, 13వ వర్ధంతి సభ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సీపీఐ(ఎం) ఏర్పడిన తర్వాత 1977లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సీపీఐ(ఎం) ప్రభుత్వం ఏర్పడిందన్నారు. 1977 నుంచి 2001 వరకు (24 సంవత్సరాల) బెంగాల్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జ్యోతిబాసు పనిచేశారని తెలిపారు. ఆయన పరిపాలనలో అనేక ప్రజా అనుకూల చట్టాలను తీసుకొచ్చారని గుర్తుచేశారు. బెంగాల్ రాష్ట్రంలో 12. లక్షల ఎకరాల భూమి పంచిన ఏకైక ముఖ్యమంత్రి జ్యోతిబాస్ లని కొనియాడారు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానమంత్రి అభ్యర్థిగా జ్యోతిబాసును ప్రకటిస్తే పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పిన వ్యక్తి జ్యోతిబాసు అన్నారు. కార్మిక చట్టాలు పేదల అనుకూల నిర్ణయాలు తీసుకోవడంలో జ్యోతిబాస్ కీలక పాత్ర పోషించారని పెర్కొన్నారు. బెంగాల్ రాష్ట్రంలో వామపక్ష సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించారన్నారు.నేటి తరానికి ఆయన ఉద్యమాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, నాయకులు హనుమంతు, సయ్యద్, జహంగీర్ ,భరత్, భాను ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

కూలీ తక్కువ పని ఎక్కువ ?



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో వరి నాట్లు వేయటానికి జార్ఖండ్ మగ కూలీలు వరి నాట్లు వేయటంలో నిమగ్నం అయ్యా రూ మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శివారులో గల మేఘ్యా నాయక్ పొలంలో వరి నాట్లు వేస్తున్నారు. స్థానిక మహిళా కూలీలు దొరకకపోవటంతో ఝార?ండ్ కు చెందిన కూలీలు రాజాపూర్ మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామంలో గత కొన్నిన్లుగా నివాసం ఉంటున్న జార్ఖండ్ కూలీలు వరి నాట్లు వేయటం .మేస్త్రి పనికి పోవడం ఏ పని అయినా వెనకాడకుండా చేస్తూ జీవనం గడుపుతున్నట్లు నవ తెలంగాణతో అన్నారు . వరినాట్ యజమాని వివరణ స్థానిక మహిళా కూలీలు ఎకరాకు 6000 తీసుకుంటూ ఎకరాకు 24 సీసాలో కళ్ళు చొప్పున కళ్ళు అడుగుతారు. కానీ ఝార?ండ్ కూలీలు ఎకరాకు 5000 రూపాయలే తీసుకొని నాట్లు వేస్తున్నారని మేఘా నాయక్ మాజీ ఎంపిటిసి తెలిపారు. నారు వారే తీస్తారు వారే మడిమడికి పంచుతారు వరి నారు వేస్తారు. స్థానికుల కూలీల కంటే ఝార?ండ్ కూలీల మిన్న అని ఆయన అన్నారు. పరిసర ప్రాంతాల నుండి వెళుతున్న రైతులు ఇలాంటి కూలీలతో పని చేయించుకోవాలని వారు అనుకుంటున్నారు స్థానిక మహిళా కూలీలు కోళ్ల ఫారాలు పరిశ్రమలలో హెూటల్లో ఎక్కువగా పనులకు వెళ్లడంతో కూలీల కొరత ఏర్పడ్డట్లు స్థానిక రైతు తెలిపారు.

కంటి వెలుగుపై గ్రామాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించండి :కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 19వ తేదీ నుండి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరు ముఖ్యంగా సర్పంచులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు పిలుపునిచ్చారు. కంటి వెలుగు నిర్వహణపై మంగళవారం ఆయన సర్పంచులు, ఎంపీఓలు ,వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులు పూర్తి అంకితభావంతో పనిచేస్తే కంటి వెలుగు విజయ వంతం అవ్వడమే కాకుండా, వారికి గ్రామాలల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. అందువల్ల గ్రామాలలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమానికి సర్పంచుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని, అదేవిధంగా ఇతర ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. కంటి వెలుగు పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కంటి వెలుగుపై మంగళవారం జిల్లా వ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. కంటి వెలుగు నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, జిల్లాకు సుమారు 40 వేల పైగా కంటి అద్దాలు కూడా వచ్చాయని తెలిపారు. గ్రామాలల్లో ఒకేసారి అందరూ గుంపుగా కంటి పరీక్షల కోసం రాకుండా ముందుగానే స్లాట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో కంటి వెలుగు పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు వెంటనే అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 18న రాష్ట్రస్థాయిలో ఖమ్మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్ రావు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, 19వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని గుర్తుచేశారు. అదే రోజు జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల అన్ని మండలాలు, గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫిడెన్స్‌లో అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ,,డీపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ప్రనిల్ చందర్ సాగర్ ,సర్పంచులు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

' రోహిత్ ఆత్మహత్యకు ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ వేధింపులే కారణం '



మహబూబ్ నగర్ : రీసెర్చ్ స్కాలర్ రోహిత్ ఏముల ఆత్మహత్యకు ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ వేధింపులే కారణమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య అన్నారు. రీచర్స్ స్కాలర్ రోహిత్ వేముల 7వ వర్ధంతిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగ ళవారం మహబూబ్ నగర్ లోని సీఐటీయూ కార్యా లయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య,కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాణిక్యం రాజు, మహబూబ్ నగర్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణు వర్ధన్ అధ్యక్షులు సత్యం నాయకులు శ్రీను, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్, నాయకులు జహంగీర్ , గాలెన్న పాల్గొన్నారు.

జడ్చర్లటౌన్: మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదు లోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం అన్నారు.జడ్చర్ల మండల కేంద్రము లోని నేతాజీ చౌరస్తా లో రోహిత్ వేముల ఏడవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు.బిజెపి ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్,కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి నాగరాజు, మండల అధ్యక్షులు బాల్ చెన్నయ్య, సాయిలు, సుగుణమ్మ మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ : రోహిత్ వేముల ఓ గొప్ప విద్యార్థి నాయకుడని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. మంగళవారం రీచర్స్ స్కాలర్ రోహిత్ వేముల 7వ వర్ధంతిని రిషి జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ కమిటి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, అప్పటి సెంట్రల్ యూనివర్సిటీ వి సి , ఏబివిపి, అర్ ఎస్ ఎస్ ల వేధింపుల వల్లనే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. విద్యా రంగంలో మత భావాలు చో ప్పిస్తూ ప్రశ్నించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణమే నూతన విద్యా విధానాన్ని తరిమికొట్టి విద్యార్థుల భవిష్యత్ కాపాడు కోవాలనివారు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు రాము మాణిక్యం భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



'బావ ప్రకటన స్వేచ్ఛపై దాడిని ఖండించండి '



నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేడు దేశంలో జరుగుతున్న బావ ప్రకటన స్వేచ్ఛపై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడిని ఖండిస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, కేవీపీఎస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆవాజ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్, టీఎస్ యుటిఎఫ్ తదితర సంఘాల నుంచి నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మల్లికార్జున టీచర్ పై ఆర్ఎస్ఎస్ బిజెపి సంగ్ పరివార్శక్తులు అతనిని స్కూల్ నుండి ఊర్లో ఊరేగింపుగా తీసుకెళ్లి దేవాలయంలో బొట్టు పెట్టి క్షమాపణలు చెప్పించి దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విఘాతమన్నారు రాజ్యాంగంలో భావ ప్రకటన స్వేచ్ఛ ప్రజాస్వామ్యం సౌభ్రాతృత్వము అనే అంశాలు లిఖితపూర్వకంగా ఉన్నాయని వాటిని బేకతర చేస్తూ సంగ్ పరివారశక్తులు ఉపాధ్యాయుడైన మల్లికార్జున్ ను వినాయక చవితికి చందా ఇవ్వలేదని సాకుతోనే దాడులకు పాల్పడ్డారని దళిత ఉపాధ్యాయుని అవమానించి భావ ప్రకటన పై దాడి చేయడం దౌర్జన్యానికి పాల్పడిన దోషులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారిని అరెస్టు చేసి రిమాండ్ పంపాలని ఆయన డిమాండ్ చేశారు టీపీఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి మాట్లాడుతూ సాంగ్ పరివారశక్తుల దాడులు దౌర్జన్యాలు దళితులపై బీసీలపై పాల్పడము దారుణమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.అనంతరం జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వెనుకబడిన తరగతులు దళితులు పై ఆర్ఎస్ఎస్ బిజెపి నిరంతరము దాడులకు పాల్పడుతుందని దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే రవికుమార్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ,సత్యం, జహంగీర్ ,ఆదివిష్ణువర్దన్ గోనెల రాములు, వరద గాలెన్న, శ్రీనివాసులు, మాణిక్యం రాజు, తదితరులు పాల్గొన్నారు.

తూతు మంత్రంగా.. తనిఖీలు ?

- జోరుగా కల్తీ మద్యం దందా..?
- పట్టించుకొని పాలకులు
- కల్తీ మద్యంకు బలైన కుటుంబాలను ఆదుకోవాలి : సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పర్వతాలు



(ఫైల్ ఫోటో)లు



కల్తీ లిక్కర్ మాఫియా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా కల్తీకల్లు కల్తీ మద్యం మాఫియా రాజ్యమేలుతుంది. ఎక్చేంజ్ శాఖ ఉదాసీనత షరా మామూలుగామారింది. దీంతో కల్లు, మద్యం వ్యాపారులది ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. కల్తీకల్లు కాటుతో మరణాలు సంభవిస్తున్నా అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు సరిపెడుతున్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనతో పాలమూరులోని ఆబ్కారీ శాఖ వ్యవహారి శైలి మరోసారి సంచలనంగా మారింది. ఓ మద్యం దుకాణం వద్ద లిక్కర్ తాగి ఇద్దరు అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలిసింది. ఎక్సైజ్ అధికారులు కేవలం శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించి చేతులు దులుపుకొన్నారు. ఆ తర్వాత ఇక్కడ తనిఖీలు నిర్వహించకపోవడం తాజాగా ఆ మద్యం దుకాణంలో లిక్కర్లో కల్తీ లేదని తేల్చడం విమర్శలు గుప్పు మంటున్నాయి.రిపోర్టును తారుమారు చేయించారని సమాచారం. మద్యం వ్యాపారులు, కల్లు డిపోలు నిర్వాహకుల నుంచి వసూలు చేస్తున్న మొత్తం డబ్బులు కింది శాఖ నుంచి పై స్థాయి వరకు వాటాలుగా తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. పై స్థాయి అధికారులు ఒక్కో కల్లు డిపో, వైన్స్ ద్వారా రూ. 3000 నుంచి రూ.5000 చొప్పున వాటాలు అందుతున్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో 312 కల్లు డిపోలు 230 మద్యం దుకాణాలు ఉన్నాయి. నెలకు రూ. 50 లక్షల వరకు ముడుపులు అందుతున్నట్లు అంచనా.2022 జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉమ్మడి జిల్లాలో నకిలీ మద్యంతో పాటు అక్రమ రవాణాకు సంబంధించి 47 కేసులు నమోదు కాగా 57 మంది అరెస్టు అయ్యారు. 469 లీటర్ల లిక్కర్ 7.8 లీటర్ల బీరుతోపాటు 24 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వనపర్తి, నాగర్‌కూల్ జిల్లాలో ఒక కేసు కూడా నమోదు కాకపోవడం విశేషం. ఇక కల్లు విషయానికోస్తే కేవలం 16 కేసులు నమోదు కాక అందుతో 12 షాపులు మాత్రమే లైసెన్సులు రద్దు చేశారు.ఎక్సైజ్ శాఖ అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు నిర్వహించడంతో కల్తీ కల్లు తాగి కొందరు చని పోవడానికి వారి నిర్లక్ష్యమె కారణమని చేప్పా వచ్చును. ఈ నేపథ్యంలో కల్తీకల్లుపై నిఘా కరువు కావడంతో పాటు ఆ శాఖలో అవినీతి పెరిగినట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి.ఆ విషయమై ఓ అధికారి ఈ సంప్రదించగా ఆయన సంప్రదించేందుకు నిరాకరించారు.ఏది ఏమైనా కల్తీ కాటుకు బలవుతున్నది సామాన్య మధ్యతరగతి ప్రజలు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, అడ్డా కూలీలు పారిశుద్ధ కార్మికులే అధికంగా ఉంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేయాల్సి ఉంది. కల్తీ లిక్కర్ కు సంబంధించి రిపోర్ట్ తారుమారులో కీలకంగా వ్యవహ రించినట్లు ఓ అధికారి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.సదరు అధికారి ఎక్సైజ్ శాఖలో అవినీతికి అలవాటు పడిన పలువురుతో కలిసి పలు డిపోలు వైన్స్ బార్ల నుంచి వసూళ్లకు పాల్పడినట్టు సమాచారం.

కల్తీ మద్యంకు బలైన కుటుంబాలను ఆదుకోవాలి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఉన్న మోతి వైన్స్ కల్తీ మద్యం సేవించి మరణించిన కుటుంబాలను ఆదు కోవాలి. కల్తీ మద్యం సేవించి ఇద్దరు బలైన ఆవైన్‌షాప్‌పై చర్యలు గైకొనక పోవడం శోచనీయం. అధికార పార్టీ బలంతోనే ఆ వైన్ షాపు నడుస్తున్నది. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కుటుంబాలకు న్యాయం చేయాలి.

పర్వతాలు, సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ
వనపర్తి
2
బుధవారం 18 జనవరి 2023



సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం అనారోగ్యాలకు గురై సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇద్దరికీ, మోట్లపల్లి గ్రామానికి చెందిన ఒకరికి , మొత్తం మూడు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రిరవికుమార్ మాట్లాడుతూ సీఎంసహాయ నిధి నుంచి వచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

'గిరినుల హక్కులను హరిస్తే కాలగర్భం తప్పదు '

కందనూలు : రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని దళిత, గిరిజనుల హక్కులను హరిస్తూ వారిపైనే తప్పుడు కేసులు నమోదు చేస్తున్న వారిని ప్రోత్సహిస్తున్న పాలకులు కాలగర్భంలో కలవక తప్పదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్యానాయక్, విద్య , రాములుపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలన్నారు.నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 22న నిర్వహించే సభలో రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యం, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి , సీఎల్పీ నేత బట్టి విక్రమార్కతో పాటు ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు అన్ని జిల్లాల అధ్యక్షులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీసెల్‌జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్ భారతి సాయిబాబాపాల్గొన్నారు

అభివృద్ధి పనులకు రూ. 2.80 కోట్లు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజక వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గాలకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు షాదీఖానా నిర్మాణం కోసం రూ. 2 కోట్లు, ఇతర పనులకు రూ.80 లక్షలు మంజూరు అయ్యాయని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పల్సర్ రమేష్ గౌడ్, ముస్లిం మైనార్టీ నాయకులు సర్దార్ ఖాన్ రహీం తెలిపారు.మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ వర్గాలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొప్పుల ఈశ్వర్లు ప్రత్యేకంగా శ్రద్ధ వహి ంచి నిధులు కేటాయింప చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ వర్గాలతో పాటు అన్ని మతాలు, అన్ని కులాలకు తగిన విధంగా గుర్తింపునిస్తూ, అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. వనపర్తి పట్టణంకు నిధులు మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నిరంజన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీ చేరుకోవడానికి ముస్లింవర్గాలను ఏకతాటిపైకి తెస్తామన్నారు. కార్యక్రమంలో మైనారిటీ పట్టణ అధ్యక్షుడు జోహెబ్‌హుస్సేన్, కోఆప్షన్‌మెంబర్ గులాం ఖాదర్‌ఖాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారణకు కృషి :కలెక్టర్

నవతెలంగణ- ధరూర్

జిల్లాలో ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి రోడ్డు ప్రమాదాలను నివారించాడానికి లైన్ డిపార్టుమెంట్లు తగిన చర్యలు తీసుకుంటే ప్రమాదాలను తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్‌లు అన్నారు. మంగళవారం కల్లెక్టరేట్ సమావేశపు హాల్‌లో ఎస్పీ, రవాణ, ఆర్టీసీ , మున్సిపల్ కమిషనర్, పంచాయత్ రాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులతో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు హైవే దగరలో ఉన్నందున ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశముందన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వాహనదారులు సీట్ బెల్ట్, హెల్మెట్ కచ్చితంగా పెటుకునేలా చూడాలన్నారు. రోఢ్ల పై ఉన్న పొదలను తొలగించి , హై మాస్క్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లాలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రధాన రహదారులపై సీసీ. టీవీ, కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలను ఉల్లగించే వారి ఫోటో లు తీసి ఆన్లైన్ లో చలాన్ కట్టెలా ఏర్పాట్లు చేసామని తెలిపారు. సమావేశం లో డీ ఎస్పీ రంగ స్వామి, జిల్లా రవాణ అధికారి పురుషోత్తం రెడ్డి, ఆర్‌టీసీ డిపో మేనేజర్ రామ్ మోహన్, మున్సిపల్ కమిషనర్ నర్సింహులు, , ఆర్ అండ్ బీ ఈఈ. ప్రగతి, పంచాయత్ రాజ్ డీఈ లు, ట్రాన్స్పోర్ట్ అధికారులు , నేషనల్ హైవేసైట్‌ఇంజనీర్లు,వరుణ్ మిత్ర, రామాంజనేయులు, సమిఉల్ల పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ పోరాటాలతో బదిలీల ప్రక్రియ

నవతెలంగాణ - అచ్చంపేట

టీఎస్ యూటీఎఫ్, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలోపోరాటాలు, నిరసనలు చేశాం పోరాటం పలితంగా ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ప్రారంభించేందుకు చొరవ చూపుతుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్ అన్నారు. మంగళవారం నవతెలంగాణతో మాట్లాడారు. ఏ ఆటంకాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యాశాఖ చేపట్టే పదోన్నతులు, బదిలీలతో సర్కారు బడులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు.పదోన్నతులు లేక పర్యవేక్షణ లేక పూర్తిగా గాడి తప్పుతుందన్నారు. తాజాగా చేపట్టనున్న బదిలీలు పదోన్నతులతో అటు ఉపాధ్యాయులకే , కాకుండా విద్యార్థులకు కూడా ప్రయోజనం కలగనుందన్నారు.

జంతు సంక్షేమం ప్రతి పౌరుడి బాధ్యత

నవతెలంగాణ - కందనూలు

జంతు సంక్షేమ చట్టాలను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రజలు పాటించాల్సిన నిబంధనలు అనే కరపత్రాన్ని విడుదల చేసి ప్రజలు పాటించ వలసిన నిబంధనలను వివరించారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు. వాటికి ఆహారం, తాగునీరు అందించాలని సూచించారు. వాటిని హింసకు గురిచేయరాదని, పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని, అలాగే అవి నివసించే ప్రాంతాలలో గాలిపటాలు ఎగుర వేయరాదని సూచించారు. వాటికి ఉన్న దారాలు (మాంజా) వల్ల అనేక పక్షులు మృత్యువాత పడుతున్నాయన్నారు. పెంపుడు జంతువులను అమ్ముట, కొనుట మరియు వాటి సంతాన అభివృద్ధి (బ్రీడింగ్) చేయడం ద్వారా వ్యాపారము చేయువారు తప్పనిసరిగా రాష్ట్ర జంతు సంరక్షణ బోర్డు నుంచి రిజిస్ట్రేషన్ పొందాలని పేర్కొన్నారు. ఎవరైనా జంతు బలులు ఇచ్చినచో శిక్షార్హుల గుదుదని, బహిరంగ ప్రదేశాలలో జంతువధ చేయరాదన్నారు. జంతు సంరక్షణ సేవచేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. కార్యక్రమం లో జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్, జెడ్పి సీఈఓ శ్రీమతి ఉష , డిఆర్డిఏ పిడి నరసింహారావు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

పెట్టుబడి సాయాన్ని పెంచేందుకు శ్రీకారం

అమరచింత : పీఎం కిసాన్ సహాయం నిధులను ఏడాదికి ఎనిమిది వేలకు పెంచేందుకు కేంద్రం శ్రీకారం చుడుతున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కురువ హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం అమరచింతలో వారు మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయాన్ని మరింత పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు విడతలుగా రూ.2000ల చొప్పున ఆరువేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ మొత్తాన్ని నాలుగు విడతలుగా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 8వేలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశంలోఈ విషయాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు.

శివస్వాములకు అన్నదానం

ఆత్మకూర్ : పట్టణంలోని బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం వద్ద పట్టణానికి చెందిన వడ్డే చిన్నయ్య స్వామి పార్వతమ్మ దంపతులు శివస్వాములకు అన్న దానం చేశారు. కార్యక్రమంలో వడ్డే వెంకటన్న, విగ్నేష్, అజయ్, గురు స్వాములు బాల కృష్ణ ,అంజి, బాలన్న, రఘు, విష్ణు ,నరేందర్, బోరెల్లి రాము, దండు రవి , గణేష్ , రాజు పాల్గొన్నారు.



ప్రమాదం అంచున ప్రయాణం

- పట్టించుకోని అధికారులు
- కృష్ణానదిపై మూడు కిలోమీటర్ల పాటు ప్రయాణం
- బోటు ప్రమాదం జరిగి 15 ఏండ్లు
- 2007 నాటు పడవ మునిగి 61 మంది జల సమాధి
- భారీగా తరలివస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు
- నేడు లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం





నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 16 నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం జరిగే రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాది సంఖ్యలో తరలి వస్తుంటారు. ఈ క్షేత్రానికి రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. కష్ణానదిపై దాదాపుగా మూడు కిలోమీటర్ల పాటు 30 నిమిషాల ప్రయాణం చేసి సింగోటం క్షేత్రానికి చేరుకుంటారు. ఏటా భక్తులు ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నా అధికారులు సరైన ఏర్పాట్లు చేపట్టడం లేదని ఆరోపణలు లేకపోలేదు. కష్ణానది సింగోటం జాతరకు వెళ్తూ.. 2007లో 15 ఏళ్ల క్రితం ఇదే జనవరి నెల18న నాటు పడవ మునిగి 61 మంది జల సమాధి అయిన సంగతి తెలిసిందే. దీంతో కొన్నేళ్లపాటు ప్రభుత్వం పడవ ప్రయాణాలను నిషేధిస్తూ ఆకస్మిక ఆంక్షలు విధించింది. ఆ తరువాత ఇప్పటికీ ప్రత్యామ్నయం ప్రయాణ మార్గం తెలుగు రాష్ట్రాల పాలకులు చేపట్టలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 16న సింగోటం జాతర ప్రారంభమైంది. భారీ ప్రమాదం జరిగి 15 ఏళ్లయినా వంతెన నిర్మాణం లేకపోవడం, కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం వంటి సదుపాయాల ఊసేలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ నది తీర ప్రాంతం నుంచి సింగోటం జాతరకు ప్రతి ఏటా వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుంటారు. ఏపీలోని ఆయా జిల్లాల నుంచి దాదాపు 20 నుంచి 30 వేల మంది వరకు భక్తులు వస్తుంటారు. కర్నూల్ జిల్లా నుంచి వచ్చే వారు దాదాపుగా కష్ణా నదిపై మరబోటు, నాటు పడవల ద్వారా వెళ్తారు. కర్నూలు నుంచి రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేయాలంటే 200 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అదే నది మీదుగా ప్రయాణం చేస్తే కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. సమయం ఆదాతో ఛార్జీల ఖర్చు తగ్గుతుందని ప్రయాణికులు అంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడియాల మండలం నెహ్రూ నగర్ తీర ప్రాంతంలో ఘాట్ వద్ద నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లాలంటే మర పడవలే దిక్కు. శ్రీశైలం జలాశయంలో ఇదే నెలలో దాదాపు 840 అడుగుల నీరు ఉంటుంది. నది దాటాలంటే మర బోటులో దాదాపు 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది. సిద్దేశ్వరం ఘాట్ నుంచి కేవలం 8 నిమిషాలు, సంగమేశ్వర ఘాట్ నుంచి 18 నిమిషాల వ్యవధి పడుతుంది. ఎక్కడి వారు అక్కడ ఒక్కో బోటు, నాటు పడవలో దాదాపు 70 నుంచి 76 మందిని తరలించేవారు. ఒక్కొక్కరి నుంచి రూ. 40 నుంచి 60, 80ల వరకు ఛార్జీ వసూలు చేసే వారు. నాటు పడవ మునిగి 61 మంది జల సమాధి అయిన ఘటన తర్వాత కొంతకాలానికి మళ్లీ నాటు పడవలు మరుబోట్ల ద్వారా ప్రజలు నదిని దాటుతూ వస్తున్నారు. ప్రారంభమైన మొదట్లో 20 వేల వరకు బోట్ టెండర్ లు ఉండగా ప్రస్తుతం 60 లక్షల వరకు టెండర్లు వెళ్లాయి. నదిపై ప్రయాణిస్తున్న వారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం భారత్ మాల ప్రయోజన పథకంలో భాగంగా రూ.1300 కోట్లతో కల్వకుర్తి నంద్యాల 167 కె జాతీయ రహదారి నిర్మాణాన్ని చేపట్టబోతుంది. ఇందులో భాగంగా నది వంతెనను రూ. 650 కోట్లతో నిర్మించనుంది. ఈ క్రమంలో వంతెన సాయంతో బ్రిడ్జితో పాటు బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలనే డిమాండ్ తెరపైకి వస్తున్నాయి.అయితే జాతర సమయంలో నది ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.



'కంటివెలుగు'ను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్



నవతెలంగాణ వనపర్తి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత "కంటి వెలుగు" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని బాల భవన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన "కంటి వెలుగు" కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 19న ప్రారంభించనున్న రెండోవిడత "కంటి వెలుగు" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 18ఏళ్ల పూర్తైన ప్రతిఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఇప్పటికే ఆయా కేంద్రాలలో రీడింగ్ అద్దాలను, ప్రిస్క్రిప్షన్ అద్దాలను అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్‌కు వైద్య సిబ్బందిచే కంటి పరీక్షలను నిర్వహించారు. కంటి పరీక్ష కేంద్రంలోని కంటి అద్దాలను, పరిసరాలను పరిశీలించారు."కంటి వెలుగు" కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా (28) వైద్య బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే వారికి అవసరమైనమౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్య సిబ్బందిచే కంటి పరీక్షల అనంతరం కంటిఅద్దాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, 100 శాతం కంటి పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంబడి మునిసిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, ఏఓ. డా సాయినాథ్, కౌన్సిలర్ సత్యం సాగర్, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ - వనపర్తి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన ఎస్‌సీ అభ్యర్థులకు గ్రూప్ 2,3,4 ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ ఈ నెల 17 నుంచి 31 వరకు www.tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం: 9989255708ను సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి 'కంటివెలుగు'

నవతెలంగాణబి - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలో రెండు గ్రామాలు, అమర్‌చింత మండ లంలోని ఒక గ్రామంలో ఈ రోజు కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ రంజిత్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలో ఖానాపురం, పిన్నంచర్ల గ్రామాలు అమరచింత మండల పరిధిలో సింగంపేట గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభ మవుతుందని,18ఏళ్ల పైబడిన వారు ఆధార్‌కార్డుతో శిబిరానికి చేరు కోవా లని, ఐటీ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలవరకు కొనసా గుతుందని ఆయన వివరించారు.

'కంటివెలుగు' శిబిరాల పరిశీలన



అమరచింత : అమరచింతలోని ఆయా వార్డులలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్ మంగళ వారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో ఏర్పాటు చేసిన శిబిరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ కే విజయరాములు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్‌ఖాజా, మెప్మా కోఆర్డినేటర్ యువరాజు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాప్ దగ్ధం : రూ.30వేల ఆస్తినష్టం

వనపర్తిటౌన్ : అగ్ని ప్రమాదంతో మెడికల్ షాప్ దగ్ధమై దాదాపు రూ.30 లక్షల ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉ న్నాయి. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో గల అర్బన్ మెడికల్ షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మెడికల్ షాపులో మంటలు చెలరేగడంతో చు ట్టుపక్కల వారు చూసి షాపు యజమాని మహ మ్మద్‌ఖలీల్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న యజమాని ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందజేయడంతో హుటాహుటీనా ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే షాప్ పూర్తిగా దగ్ధమైంది. పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా పట్టణ ఎస్ఐ యుగంధర్‌రెడ్డి, ఆర్ఐ మధులు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.30 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.



భూ నిర్వాసితులను ఆదుకోవాలి

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ - వీపనగండ్ల

గోపాలదిన్నే లింక్‌కెనాల్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని గోవర్ధనగిరిలోని గ్రామ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గోపాలదిన్నే లింక్‌కెనాల్‌లో వందలాది రై తులు భూములు కోల్పోయి కోట్ల నష్టం వా టిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికిఉపాధి అవ కాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించకపోతే రానున్న రోజుల్లో బాధి . తులను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అర్హులకు దళితబంధు, ధరణి తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు.జూరాల కిందున్న లింకు కెనాలకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, మండల కార్యదర్శి డీ. బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్‌పాషా, సర్పంచ్ ఆర్ మౌలాలి, బాలగౌడ్, సీహెచ్ వెంకటయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



నవతెలంగాణ - వనపర్తి

రజకుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రజకసంఘం జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన విజయ్ అన్నారు. మంగళవారం వనపర్తిలో రజకులముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు పెద్దలు, రిటైర్డ్ ఉద్యోగులకు కోర్ కమిటీ సభ్యులు ఆయన జీజే శ్రీనివాసులు, పాపన్న , వెంకట్రాములు,కొండయ్య , పోలీస్ వెంకటస్వామి , నీలం లక్ష్మయ్య,పాలకొండ సత్యనారాయణ , ఆంజ నేయులు ఎర్ర సత్యనారాయణ బాలస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా లోని పలు గ్రామాల రజక సంఘం నాయకులు ఆయన నివాసానికి చేరుకొని శాలువాతో సన్మానించారు. ఘనపూర్ గ్రామానికి చెందిన విజయ్‌ని రజక సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షణీయమని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కొత్తకోట లక్ష్మయ్య వనపర్తి ప్రవీణ్ మహేందర్. ఆత్మకూరు బాలరాజు మదనాపూర్ బాలస్వామి రేటర్డ్ ఉద్యోగులు, థాయ్ కుమార్, ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన రజకసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు 19న టెలికాన్ఫరెన్స్

నవతెలంగాణ -కందనూలు

ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలోజాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28న పురస్కరించుకొని సైన్సు ఉపాధ్యాయులు విజ్ఞాన శాస్త్రబోధనలో నూతన పోకడల అన్వేషణకు, సమర్థవంతంగా బోధించుటకు సమర్పించబోయే సెమినార్ పత్రాలు ఏ విధంగా రాయాలో అనే అంశంపై సైన్స్ ఉపాధ్యాయులకు 19న ఉదయం 11 గంటల నుంచి ఒక గంటవరకు టెలికాన్ఫరెన్స్ ఉంటుందని డీఈవో గోవిందరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని సైన్సు ఉపాధ్యాయులు అంతా ఉపయోగించుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి వీడీఎఫ్ అండ

- ఫౌండేషన్ చైర్మన్ సింధూర రెడ్డి

నవతెలంగాణ- అచ్చంపేట



లింగాల మండలం రాంపూర్ చెంచు పెంటలో అంకులయ్య అనే చెంచు కుటుంబానికి చెందిన గుడిసె గతవారం చలిమంటకు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న వీలేజ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చైర్మన్ సింధూర రెడ్డి స్పందించారు. సోమవారం చెంచు పెంటకు వెళ్లి కాలిపోయిన గుడిసెను పరిశీలించారు. అంకులయ్య కుటుంబాన్ని పరామర్శించారు. గుడిసెలలో నిత్యావసర సరుకులు, వంటపాత్రాలు కాలిపోయాయి. ఈ పరిస్థితిని చూసిన ఆయన వారికి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు శ్రీకాంత్ భీమా, వనవాసి కల్యాణ్ విభాగ్ నాయకులు గట్టు అశోక్, వెంకటయ్య, లింగన్నా, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనునాయక్, అంబేద్కర్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు పి.సహదేవ్, రవితేజ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

యువత క్రీడలపై ఆసక్తిని పెంచిపొందించుకొని క్రీడల్లో రాణించిపేరు ప్రఖ్యాతులు సాధించాలని గంట్రావుపల్లి సర్పంచ్ పగిడాల చిన్నయ్య, మాజీ రైతు మండల సమన్వయ సమితి అధ్యక్షుడు ఎల్ లక్ష్మణరావు అన్నారు. మండల పరిధిలోని గంట్రావుపల్లిలో సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను మాస్టర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎల్ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన గంట్రావుపల్లిజట్టు ప్రథమ బహుమతిని రూ. 25,116, రెండో బహుమతి రూ. 15,116, మూడో బహుమతి 16 ,116లను సర్పంచ్ చిన్నయ్య, లక్ష్మణరావు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధపార్టీలకు చెందిన నాయకులు సురేందర్రావు, నాగశేషు, పరశురాముడు, వెంకటస్వామి, దేవేందర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించండి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

పంటలకు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిగ దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని బుద్ధసముద్రంలో వరి నారు మడులను పరిశీలించారు. వరి నారుమడులలో అగ్గితెగులు ఆశించిందని గుర్తించి, ప్రస్తుతం చలితో కూడిన వాతావరణం ఉన్నందున ఈ తెగులు ఉధృతి పెరిగిందని దీనికి ఎప్పటికప్పుడూ నీరుపెట్టి తిస్తుండాలని తెలిపారు. వీటి నివారణకు నాటివో అనే శిలింద్రణశిని వారంలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి రైతులకు సూచించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ బాలయ్య, రైతులు బాలరాజు, విజయ్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతి ప్రధానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలలోని ఆమ్లెట్ గ్రామమైన బాచారంలో సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ మహిళలకు ముగ్గులపోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి ఒక గ్రామ్ బంగారం, రెండో బహుమతి 5తులాల వెండి, మూడో బహుమతి రెండు తులాల వెండిని అందజేశారు. గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి నందుకు, బహుమతుల ప్రధానం చేసినందుకు గ్రామస్తులు సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డికి, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశికళ శివశంకర్, ఉప సర్పంచ్ నిమ్మల మషన్న, వార్డు సభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, మహేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలో సంతబజార్ యూత్ ఆధ్వర్యంలో లోకల్ గల్లీసర్కిల్ టోర్నమెంట్ గతమూడు రోజులుగా కొనసాగుతుంది. 8జట్లు పాల్గొన్నాయి. మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో లెవెన్‌స్టార్ జూనియర్స్, ఎస్‌వీఎఫ్ టీమ్స్ తలబడ్డాయి. ఇందులో లెవెన్‌స్టార్స్ జూనియర్స్‌జట్టు ఫైనల్‌లో మొదటి బహుమతి గెలుపొంది. రూ. 5వేలు సొంతంచేసుకుంది. రెండో బహుమతి ఎస్‌వీఎఫ్ రూ.3 వేలు గెలుపొంది సొంతచేసుకుంది.ఈ కార్యక్రమలో సర్పంచ్ వెంకటస్వామి, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి దూరెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కి షీల్డ్‌లను జహంగీర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ రవిగౌడ్, ప్రవీణరెడ్డి, ప్రదీప్‌కుమార్, రామకృష్ణమూర్తి, రవి, అచ్యుత్, కల్యాణ్, వినోద్, ఖలీల్, పవన్‌రెడ్డి, కృష్ణయ్య, శేఖర్‌యాదవ్, పాల్గొన్నారు.

విద్య వైద్యం ఉచితంగా అందిస్తాం

పెద్దకొత్తపల్లి: ప్రజా పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అంది స్తామని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాతాపూర్‌లో ప్రజా పార్టీ ముఖ్య కార్యకర్త ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 70స్థానాలనుకేటాయించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ తక్షణమే ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాపార్టీ అధికారంలోకి వస్తే కేజీ టు పీజీ వరకు ఉచితవిద్యను అందిస్తామని బీసీలందరూ ఐక్యంగా ఉండి బీసీల హక్కుల కో సం పోరాడదామని ఆయన పిలుపనిచ్చారు. దాసరి అజయ్ కుమార్ సమ క్షంలో పలు పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ప్రజా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బెల్లీ వెంకటస్వామి, యాదవ్, నాగషేషుయాదవ్, తుల సయ్య యాదవ్, కురుమయ్య యాదవ్, ఊషన్నయాదవ్, శంకరయ్య యాదవ్, మల్లేష్‌యాదవ్, నంబర్‌శ్రీను, రాములు, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేత

కొల్లాపూర్: గ్రూప్స్ రాసే విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉద్యోగాలు సాధించాలని ఎన్ వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నక్క వేణుగోపాల్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కొల్లాపూర్‌లో ఎన్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు అవసరమైన స్టడీ మెటీరి యల్స్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఎన్‌వీఫౌండేషన్ వ్యవ స్థాపకులు మాట్లాడుతూ.. యువత సమయాన్ని వృథా చేయకుండా ప్రిపేర్ కావాలని సూచించారు. మాజీ ఎంపీపీ సుధారాణి, కౌన్సిలర్ రాముడు, శిరీష, సంధ్య, పాల్గొన్నారు.



కంటి వెలుగుపై విస్తృత ప్రచారం నిర్వహించాలి



- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించతలపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్లో మొదటి 15రోజుల పాటు నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలో 78కంటివెలుగు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమైన వెంటనే వాట్సప్ ద్వారా సందేశం పంపించాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీరాజ్ ఆరోగ్యశాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ముందుకుసాగి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపు కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్మన్ సత్యం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, డీపీవో కృష్ణ, ఆర్డీవో రాజేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అచ్చంపేటలోని పటేల్ ఫంక్షన్‌హాల్‌లో రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించనున్న కంటివెలుగు బృందాలు, ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక్కో బృందాన్ని లేపి తమ బృందంలో ఏ సభ్యులు ఎలాంటి సన్నద్ధత చేశారు. కంటి వైద్యశిబిరానికి అవసరమైన మౌళిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అచ్చంపేట డివిజన్‌పరిధిలో 205 లొకేషన్‌లు ఏర్పాటు చేసి 17 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ బృందం ఎప్పుడు ఎక్కడ ఎన్ని రోజులు క్యాంపు నిర్వహించాలి అనే ప్రణాళిక సిద్ధం చేసి రెండువారాల ముందే ఇచ్చినట్లు తెలిపారు. ఆ ప్రణాళికను ప్రజలకు స్పష్టంగా ముందే తెలిసే విధంగా చూడాలని సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు కంటివెలుగు డేటా ఎంట్రీకి సంబంధించిన సీం కార్డులను అందజేశారు. ఈ సమీక్ష సమా వేశంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా సుధాకర్‌లాల్, డీపీవో కృష్ణ, ఆర్డీవో పాండు నాయక్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో తారాసింగ్, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ర నవీన్ కుమార్

నవతెలంగాణ- తెలకపల్లి

రజక వృత్తిదారులకు రూ. 10 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ర నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. జిల్లాలో రజక వృత్తిదారులకు పదిలక్షల రూపాయలు సబ్సిడీ రుణాలు, ఉచితవిద్యుత్ లబ్దిదారులకు ఇస్త్రీపెట్టెలో స్టీమ్ ఐరన్ టేబుల్ ఇవ్వాలని, రజకులపై కుల దుహంకార దాడులు మహిళలపై అత్యాచారాలుపై జరిగే దాడులను అరికట్టడం కోసం రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, విద్యా ఉద్యోగ రంగాల్లో ఉన్న ఏబీసీడీ వర్గీకరణ, రాజకీయరంగంలో అమలు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా బి బక్కయ్య, గౌరవ సలహాదారుడిగా బి శ్రీనివాసులు, అధ్యక్షుడిగా పసుపులరవి, ప్రధాన కార్యదర్శింగా సుబ్బయ్య, కో–శాధికారిగా శివుడు, ఉపాధ్యక్షుడిగా రాములునారాయణ సహాయ కార్యదర్శిగా జగన్నాథం, బాలస్వామి, రాముడు ప్రచార కార్యదర్శులుగా పవన్‌కుమార్ బి శివ గౌరవ సలహాదారులుగా లింగస్వామి, నడిపయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రజకులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రజక వృత్తిదారుల మండల నాయకులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలి



అచ్చంపేటలో..



కొల్లాపూర్‌లో..

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్

నవతెలంగాణ -అచ్చంపేట

నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన దళిత టీచర్ మల్లికార్జున్‌పై అక్రమంగా దాడిచేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ గుండాలను వెంటనే అరెస్టుచేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో హమాలీ కార్మికులు ప్లే కార్డులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానుద్దేశించి సీఐటీయూ ఆయన మాట్లాడారు.. దళిత టీచర్ మల్లికార్జునపై జరిగిన దాడిని మేధావులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు, అందరూ ఖండించాలన్నారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై విపరీతమైన దాడులు చేస్తున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు దుర్గయ్య, మార్కెట్ కార్యదర్శి మంగ్యానాయక్, మంగలి మల్లయ్య, లక్కీరామ్, మల్లయ్య, బాలు, చంద్రయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్: దళిత టీచర్ మల్లికార్జున్ పై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మంగళవారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాచేసి అనంతరం ఆర్డీవో హనుమనాయక్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళితటీచర్ మల్లికార్జునను కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుడి గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అతని అవమానపరుస్తూ గ్రామవీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగులను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, సీఐటీయూ హమాలి నాయకులు పెబ్బేటి వెంకటస్వామి, సత్యనారాయణ, కురుమయ్య ఎల్లయ్య, ఈదన్న తదితరులు పాల్గొన్నారు

కందనూలు: నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జున కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుడు గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానపరుస్తూ గ్రామవీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర నిరసన చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వదిన రామయ్య, జిల్లా కో–శాధికారి నాయకులు హుస్సేన్ ధర్మయ, శివరాం, వెంకటయ్య, మాసన్న, బాలయ్య, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.



కందనూలులో..

గెలుపుఓటములు సమానంగా స్వీకరించాలి



ఊరుకొండ : క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓట ములను సమానంగా స్వీకరిం చాలని రేవల్లి సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రేవల్లిలో నిర్వహించిన ఆర్‌పీఎల్ వాలీబాల్ టోర్న మెంట్ గ్రామ క్రీడాకారుల మధ్య హెూరా హెూరీగా కొనసాగింది. సంక్రాంతి పర్వదినాన జెడ్పీచైర్ పర్సన్ శాంత కుమారి రవీందర్ చేతుల మీదుగా ప్రారంభమైన వాలీ బాల్ టోర్నమెంట్‌లో గెలు పొందిన క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, మండల నాయ కులు బీరమేష్ చేతుల మీదుగా షీల్డ్ లతో పాటు నగదును ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు. అదేవిధంగా రేవల్లిలో అయ్యూబ్ పాష యువసేన ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ మరియు ముగింపులో బహుమతుల ప్రదానోత్సవానికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టోర్నమెంట్ నిర్వహణకు రూ. 12వేలు నగదు అందజేసిన అయ్యూబ్ పాష గారికి సదా రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సమావేశం

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో గ్రామపంచాయతీ హాల్లో మండల సర్వసభ్య సమావేశం మం గళవారం ఎంపీపీ ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. పదిమంది సర్పంచ్ లకుగాను ఈ సమావేశానికి ఇద్దరు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడం గమ నార్హం. ఈ సమావేశానికి పూర్తిస్థాయిలో శాఖపరమైన అధికారులు హాజరు కాక పోవడంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశానికి వచ్చిన అధికారులు నివేదికలు చదివి వినిపించి మమ అనిపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగును ఈ నెల18న సీఎం కేసీఆర్ పారంభిస్తున్నారు. 19న మండలంలో ఈ కార్యక్రమం నుంచి నిర్వహించనున్నారు. అధికారులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవోరామయ్య అధికారులను, ప్రజాప్రతినిధులను కోరా రు. ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ భీమ్‌రెడ్డి, సింగిల్ విండ్‌చైర్మన్ విజయరా మరావు, జిల్లా కో–ఆప్షన్ మహ్మద్ మతిన్, ఎంపీటీసీలు సుమలత, వెంకటేశ్వర్లు, ఈశ్వరికుమారి, సర్పంచ్ సువర్ణమ్మ, ఏపీఎం గౌసుద్దీన్, మండల వైద్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీవో భరత్‌కుమార్, ఏపీవో మోహన్ కృష్ణ, విద్యుత్ ఏఈ వెంకటయ్య, ఏఈ సాయిరాం, అగ్రికల్చర్ ఏఈవో గోవింద్, అంగన్వాడీ సూపర్వైజర్ రత్నమాల,ఏఎన్ఎం సుమిత్ర, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ -కల్వకుర్తి

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా క్వాలిటీ మేనేజర్ సంతోష్ అన్నారు. మంగళవారం ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బందికి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైనవైద్య సేవలు అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. ఆస్పత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య మరింత పెరగాలని అవుట్ పేషెంట్లు ఇన్ పేషెంట్లకు మెరుగైనవైద్యసేవలు అందించాలని సూచించారు. పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, ఆస్పత్రిలో ప్రతిగదిని ప్రతిరోజూ శానిటైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ శివరాం, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోద, డాక్టర్లు సందీప్ పాండురంగ, విజయ్‌కుమార్, సింధు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: వైద్యాధికారులు విధులపట్ల గైర్హాజరు కాకుడండా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్లనర్సింహ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, అన్ని వార్డులను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతూ.. పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, ఆస్పత్రిలో ప్రతిగదిని ప్రతిరోజూ శానిటైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోమ్లానాయక్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- బిజినేపల్లి

బీఎస్పీ ఆధ్వర్యంలో మండలంలోని వట్టెంలో బీఎస్పీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వట్టెం గ్రామ అధ్యక్షుడిగా గడ్డిచెన్నయ్య, ఉపాధ్యక్షుడిగా మంచెల చెన్నయ్య, ఐలమోని సత్యనారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కార్యదర్శిగా బొడ్డు ఆంజనేయులు, కో–శాధికారిగా మంగనూరు నరేందర్, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా పేచ్చన్న శేఖర్, వలంటీరుగా శివప్రసాద్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని వివిధ పార్టీల నుంచి 20మంది సభ్యులు బీఎస్పీగ్రామ కమిటీలో చేరారు. కార్యక్ర మంలో జిల్లా బీఎస్పీ ఇన్‌చార్జి అంతటి నాగన్న, మండల అధ్యక్షుడు పానుగం టి రాంచందర్, ఉపాధ్యక్షుడు కావలి మల్లేష్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, బహుజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, వెలుగొండ బీఎస్పీ నాయకులు శ్రీనివాస్, బాలయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

అకాడమిక్ మానిటరింగ్ అధికారికి సన్మానం



నవ తెలంగాణ -కందనూలు

డీఈవో కార్యాలయ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సతీష్ కుమార్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశంలో బదిలీపై వెళ్తున్న సతీష్‌కుమార్‌ను డీఈవో గోవిందరాజులు సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. సతీష కుమార్ జిల్లాలో దాదాపు రెండు సంవత్సరాలపాటు అకాడమిక్ మానిటరింగ్ అధికారిగా సేవలందించి పాఠశాలల పర్యవేక్షణతో విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. తొలిమెట్టును జిల్లాలో విజయవంతంగా కొనసాగించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణను అందించి, విద్యార్థుల సామర్థ్యాలను పెంచేలా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీ రాజశేఖర్‌రావు, నోడల్ అధికారికుర్మయ్య, సెక్టోరిల్ అధికారి బరపటి వెంకటయ్య, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ప్రసాద్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రవియాదవ్, సతీష్ కుమార్‌ని ఘనంగా సత్కరించారు.

రోహిత్ వేములకు నివాళి

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రోహిత్ వేముల వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంతటి కాశన్న మాట్లాడుతూ .. నిజామాబాద్ జిల్లాలో టీచర్ మల్లిఖార్జున్‌పై మతోన్మాదంతో దాడి చేశారని తక్షణమే దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా సహాయకార్యదర్శి పొదిలిలి లిరామయ్య, ఫోరం జిల్లా కార్యదర్శి మోహన్, నాయకులు పరశురాం, బాలస్వామి, రవి, యాదయ్య పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను నిర్వహించడం అభినందనీయం ఎమ్మెల్యే

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రతి సంక్రాంతి పండుగ వృషభ రాజుల బండలాగు పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దకార్పాములలో సోమవారం ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో బండలాగుపోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యయ ప్రయాసలకు అధిగమిస్తూ రైతు సంబరాలను జరుపుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిని ఉపసర్పంచ్‌ఎల్లయ్యను దాతలను అభినందించారు. ఈ పోటీలకు మొత్తం 11జతలు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి గెలుచుకున్న అఖిలేష్‌రెడ్డి జతకు రూ. 50 వేలు, బహుమతి గోసాయి రమేష్‌రెడ్డి జతకు రూ. 40వేలు, మూడో బహుమతి నరసింహనాయుడుజతకు రూ. 30వేలు, నాలుగో బహుమతి బుల్స్ విజేతకు రూ. 20వేలు, ఐదో బహుమతి జతకు రూ. 10వేలు, అలాగే మిగతా జతలకు రూ. 5వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్యే, జెడ్పీటీసీ, ఎంపీటీసీ రైతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్రావు, పి నాగరాజు, ఎంపీటీసీలు రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి ,ఆంజనేయులు విష్ణువర్ధన్ యాదవ్ పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ధరూర్: జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బి సన్న వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఎస్పీ రంజన్‌ర తన్ కుమార్ చేతులమీదుగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవి ష్కరణ చేశారు. ఈ కా ర్యక్రమంలో వెంకట్ రాములు పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సతీష్ కుమార్, నగేష్ బాబు, ఆంజనే యులు, వాసు, రఘు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవ తెలంగాణ- కృష్ణ

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలనే డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యం ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ భుటో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో పారిశుధ్యపనులు చేపడుతున్న కార్మికులకు మూడునెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్లో ఉన్నవేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సామాజిక చట్టాలను పీఎఫ్, ఈఎస్ఐలను అమలు చేయాలని, కార్మికులకు 21వేలు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సురేంద్ర, వెంకటేష్, బసవరాజుగౌడ, రామప్ప, అంజప్ప, జిందప్ప, తాయప్ప, నర్సప్ప, శరణప్ప, బాబయ్య తదితరులు ఉన్నారు.

ఖమ్మం సభను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ- వెల్దండ

ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని భారాసా రాష్ట నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. ఖమ్మం సభకు కల్వకుర్తి నియోజకవర్గం లోని కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్ సతీష్, మహేష్, శ్రీకాంత్, మని, తదితరులు పాల్గొన్నారు.

భోజన సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ- ధరూర్

ఆశావర్కర్లకు కంటి వెలుగు ప్రోగ్రాం సందర్భంగా అదనంగా పారితోషికాలు ఇచ్చి డీఏడీఏ, భోజన సౌకర్యం కల్పించాలని ఆశావర్కర్లు యూనియన్ డీఎంహెచ్ఓ శశికళకు వినతిపత్రం అందజేశారు. వినతి అందించినవారిలో ఆశావర్కర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, పద్మ కాంతమ్మ, బాగుంటనాగ ప్రమీల, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం..

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ -వెల్దండ

కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ అని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 లో జరిగే శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. గత 8సంవ త్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బీజేపీ, టీఆర్ఎస్‌పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

నవ తెలంగాణ - వంగూరు

కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీపీ బీమమ్మ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో ఏర్పా టు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడారు.. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పవన్ కుమార్ ఎంపీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలలోని చిన్నంపల్లిలో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని చిన్నోనిపల్లిలో మొదటిగా ప్రారంభిస్తారని డీపీవో శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం స్థల పరిశీలన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కంటి పరీక్షలు చేయించే వారికి ఇక్కడ ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు ఏపీవో మహేష్, రవీందర్‌గౌడ్, సర్పంచ్ ఉమాదేవేందర్, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మండలంలోని ముక్కిడిగుండం బస్టాండ్‌చౌరస్తాలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ హాజరై వారు శంకుస్థాపన చేయడం జరిగింది భగత్ సింగ్ చిత్రపటానికి స్థానిక గ్రామ సర్పంచ్ దశరథం నాయక్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా కోట రమేష్‌లి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తున్న ఎన్నికల హామీని విస్మరించిందన్నారు భగత్ సింగ్ దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం సమాన విద్య ఉపాధి అవకాశాల కోసం తాను జీవితాన్ని బలిదానం చేస్తే నేటి పాలకులు వాటిని తుంగలో తొక్కి మతాల పేరా కులాల పేరుతో ఇచ్చిన రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు దేశ రాజకీయాల్లో యువతకు సరైనటువంటి ప్రాధాన్యత లేదన్నారు గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులకు క్రీడా మైదానాలు లేక చాలామంది యువత వారి యొక్క ప్రతిభను కనుమరుగైతుందని పరిస్థితి ఉంది కాబట్టి బడ్జెట్ సమావేశాలలో క్రీడా రంగానికి యువజన రంగానికి అధిక శాతం నిధులు కేటాయించి వారి హక్కుల్ని కాపాడాలన్నారు ఉద్యోగాల కల్పన చేయక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు రానున్న రోజుల్లో భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని యువత పోరాట మార్గంలో నడవాలని ఆ దశగా పోరాటాలు నిర్వహించి ఏ ప్రభుత్వం మెడలో వంచైనా హక్కులు సాధించుకోవాలని భగత్ సింగ్ ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తామని వారి సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిడివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ చంద్ర నాయక్,సేవ్య నాయక్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బంకల సతీష్, ముంతాజ్ అలీ, గోపాల్, శివకుమార్, రాజులి తదితరులు పాల్గొన్నారు

నల్లమలలో మద్యం మాఫియా ఆగడాలు...!

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అబ్కారి పోలీసులు

నవ తెలంగాణ-అచ్చంపేట

బీనల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవరలో మద్యం మాఫియా దందా దర్జాగా కొనసాగుతుందని అచ్చంపేట ప్రజలు తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటానికి ఎక్సైజ్ శాఖ పోలీసులు ప్రజల ప్రాణాలను బలి చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. పల్లెల్లో బెల్ట్ దుకాణాలను అబ్కారీ పోలీసులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మద్యం తాగి ఇద్దరు వ్యక్తులు చనిపోయారు.అధికారులు తనిఖీలు చేసి మద్యలో కల్తీ లేదని చెప్పడం అధికారుల పనితీరుపై ప్రజల్లో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఎక్సైజ్ శాఖ నిబంధన ప్రకారం ఐఎం ఎఫ్ఎల్ మద్యం డిపో నుంచి వివిధ పట్టణంలోని మద్యం షాపులకు సరఫరా అవుతుంది. ఏ గ్రామాల్లో ఏ ఏ పేరు గల మద్యం షాపులకు ఏ ఏ మద్యం ఎన్ని కాటన్లు సరఫరా చేశారు అనేది అధికారులు రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఒక షాపుకు అలాట్మెంట్ కేటాయించిన మద్యం ను ఆ షాపు పరిధిలో మాత్రమే విక్రయించాలి. కానీ అచ్చంపేట నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం మాఫియా ఆగడాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ఒక షాపుకు కేటాయించిన మద్యం ను ఇతర ప్రాంతాలలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమ్రాబాద్ మండలంలోని సుహాస్ వైన్స్ కు సంబంధించిన మద్యం బాటిళ్లను అచ్చంపేట పట్టణంలో మద్యం షాపులలో విక్రయిస్తున్నారు. ఈ విషయం పైన స్థానిక ఎక్సైజ్ పోలీసులకు, జిల్లా ఎక్సైజ్ అధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. నల్లమలలో మద్యానికి ప్రజలు ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించి మద్యం మాఫియాకు అడ్డుకట్ట వేయాలని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మతు నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ- ధరూర్

మనఊరు -మన బడి కార్యక్రమం కింద మంజురైన నిధులతో 24 మాడల్ పాఠశాలలో చేపట్టిన మరమ్మతు నిర్మాణ పనులు ఈజీఎస్ పనులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కల్లెక్టరేట్ సమావేశంలో పంచా యతీ రాజ్ ఎస్ఈడీఈలు, ఏఈల పల్లె దవాఖానలు, అంగన్వాడీ, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మనఊరు- మనబడి ద్వారా సూచించిన పనులను త్వరగా పూర్తి చేసేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మనఊరు. మనబడి కింద జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణ, అదనపు గదులు, ఎలక్ట్రిసిటీపనులు వెంటనే పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు. మం డలాల లోని జెడ్పీహైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల, అదనపు గ దుల నిర్మాణ పనులు పూర్తి ప్రోగ్రెస్‌లోకి రావాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠ శాల లో పనులు జరిగినవి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో కాం పౌండ్‌వాల్, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలు పర్యవేక్షించి మొదలు పెట్టిన పనులు పూర్తిచేయాలని, జిల్లాలో హెల్త్‌సబ్ సెంటర్ల పనులు, మనఊ రు- మనబడి కింద చేపట్టిన పనులు మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని ఇంజనీరిం గ్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టిన బస్తీ దవాఖానలు పనులు ఎంతవరకు వచ్చాయని డెమో ద్వారా వాటికీ సంబంధించిన ఫొటోలు, స్కూల్స్‌కలర్‌కు సంబంధించిన ఫొటోలు చూశారు. అన్ని గ్రామాల్లో పీహెచ్‌సీ పనులు ముమ్మరం చేసి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన గురించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేసిన పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు, సంబంధించిన ఫొటోలు పంపాలన్నారు. జిల్లాలో సబ్ సెంటర్లు పెండింగ్ ఉన్నవాటిని పూర్తి చెయ్యాలన్నారు. ప్రతి గ్రామాల్లో ఉన్న సబ్‌సెంటర్‌ల పనులను త్వరగా పూర్తిచేయాలని ఏఈలను ఆదేశించారు. హెల్త్‌సబ్ సెంటర్లు మొదలు పెట్టిన వాటిని పూర్తిచేసి త్వరగా వాడుకలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న కేజీబీవీ పాఠశాలల లో పెండింగ్ పనులను పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారికి ఆదేశించారు.

రెండో విడతకంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేయాలి

ఈ నెల 19 నుంచి నిర్వహించే రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించా రు. మంగళవారం పట్టణంలోని 24వ వార్డులో కంటివెలుగు ప్రారంభోత్సవానికి ముందుగా బస్తీ దవాఖానలో మాకు డ్రిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంటిరోగులను ఐదు టేబుల్‌ల ద్వారా ఎంట్రీ చేసి వారికి పరీక్షలు నిర్వహించే ట్రైల్ రన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కంటిపరీక్ష చేసినవారి వివరాలను డాటా ఎంట్రీ చేయించాలని, మొబైల్ ఉంటే వారికి వచ్చే ఓటీపీ ద్వారా వారి పేర్లను నమోదు చేయించాలన్నారు. సమావేశంలో అదనపుకలెక్టర్ అపుర్వచౌహాన్, ఎస్ఈశివకుమార్, డీఎం అండ్‌హెచ్‌వో శశికళ, డీఈ రవీందర్, సీపీవో లక్ష్మణ్, డీఈలు, ఏఈలు, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్దప్ప, మున్సిపల్ కమిషనర్ నరసింహులు, వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఎస్పీకార్యాలయంలో మంగళవారం ఆపరేషన్ స్మైల్ బృందంతో కలిసి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1నుంచి 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పేట జిల్లాలో 94మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. అందులో 15మంది బాలికలు, 79 బాలురు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మైనర్‌బాలలను ఎవరైనా బడి మాన్పించి వెట్టిచాకిరికి గురిచేసిన, పిల్లల సంరక్షణ సంస్థలలో శారీరక దండన, పిల్లలకు మత్తు పదార్థాలు లేక ఉత్పత్తులను ఇవ్వడం, మిలిటెంట్ గ్రూపుల ద్వారా పిల్లలను ఉపయోగించడం, వికలాంగుల పిల్లలపై నేరాలు, పిల్లల కిడ్నాప్, అపహరణ, చట్ట విరుద్ధమైన దత్తత మొదలైనవి చేస్తే అది నేరంగ పరిగణించబడుతుందన్నారు. అందుకు కారకులైన వారిపై కఠిన శిక్ష విధించడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మించడానికి ఆపరేషన్ స్మైల్ బృందం వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు చేస్తుందన్నారు. ప్రజలందరూ జిల్లాలో బాల కార్మికులు లేకుండా సమిష్టిగా కృషిచేద్దామని వారికి కావాల్సిన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బాలకార్మికులను చూసినప్పుడు హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధిబాలలను చూసినప్పుడు 1098 లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్య, డీసీడీవో కుసుమ, ఎస్సై రమేష్ ,ఆపరేషన్ స్మైల్ బృందం పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అద్దం లా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం 6 పల్లె దవాఖానాలు మంజూరు చేసిందని తెలిపారు. గిరిజన తండాలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయని, అదేవిధంగా బీటీ రోడ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. గ్రా మాల్లో సీసీ రోడ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఖమ్మంలో జరుగుతున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాసిల్దార్ చంద్రశేఖర్ , ఎంపీడీవో మోహన్ లాల్ , ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ , వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ , జెడ్పిటిసి విజిత రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ కుమార్, మాజీ ఎంపీపీ జయప్రకాష్ , ఏవో మంజుల, సర్పంచ్‌లు వెంకటమ్మ, రామకృష్ణ , ఎంపీటీసీ వెంకటయ్య, కార్డురామ్, నాయ కులు కిరణ్ యాదవ్, వెంకటేష్, యాదగిరి, పర్వతాలు, లక్ష్మణ్, సోమయ్య బాలకృష్ణ, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ -కందనూలు

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే పీఆర్సీని అమలు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీఈ టెక్నికల్ ఆఫీసర్ రవికుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 2022 ఏప్రిల్ నెల నుంచి రావాల్సిన పీఆర్సీ ఇంతవరకు రాలేదని అన్నారు. యాజమాన్యంతో ఎన్నిసార్లు చర్చలు విన్నవించిన ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన రావడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ వెంటనే అమలు డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి పొదిల రామయ్య, యూని యన్ జిల్లా నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నారాయణపేట టౌన్‌లో..

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడుపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నానిపేట పట్టణంలోని లాసిల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ.. మతోన్మాద వ్యక్తులు ఉపాధ్యాయుడిని చొక్కా పట్టుకొని బలవంతంగా మందిరానికి తీసుకెళ్లి భజనలు చేయించడం ఏంటని ప్రశ్నించారు. వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ధరూర్

దళిత టీచర్ మల్లికార్జున్ పై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మంగళవారం దళిత టీచర్ మల్లి కార్జున పై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని రాజ్యాంగాన్ని భావ ప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, వ్య.సా.కా సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు, సీఐటీయూ నాయకులు రాజేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఇద న్న, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ - అయిజ

మున్సిపాలిటీలోని మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే వీఎం అబ్రహం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకి ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాలఅభివృద్ధి సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు లబ్ది పొందేవిధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్నివర్గాల కులాలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభోగం తీసుకొచ్చేవిధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మేకలనాగి రెడ్డి, కో -ఆప్షన్ మెంబర్ సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాముడు, వడ్డేపల్లి జెడ్పీటీసీ కషా పోగురాజు, కౌన్సిలర్‌లు నర్సింహులు, సువర్ణ, సురేష్, మల్లికార్జున్‌రెడ్డి, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రంగుశ్రీధర్, చిన్నయాదవ్, మునిస్వామి, అనిల్, బీఆర్ఎస్ నాయకులు అజయ్, అన్నసేవా దళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ విజేతలకు బహుమతుల అందజేత



నవ తెలంగాణ- వెల్దండ

మండలంలో గత రెండు రోజులుగా రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.వివిధ గ్రామాల క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ రామకృష్ణ ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి సీఐ రామ కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిగా వుండి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్ కుమార్ సీఐరామకృష్ణ, ఎస్సై శ్రీనివాస్‌లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీజేపీ మండలఅధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, సింగిల్ విం డో మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చక్రవ ర్తి ఆంజనేయులు, వజ్రలింగంచ, సురేష్‌రెడ్డి, ఎండీఅలీ, ఆనంద్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరం సంబంధించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. చదువు బోధించిన గురువులకు సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు గతం గుర్తుచేసుకొని గురువులను సన్మానించి పాత జ్ఞాపకాలు, బాల్యం అనుభవాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నయ్య, సుధాకర్, విద్యార్థులు కోట శ్వర్, రవీందర్, ప్రకాష్, చంద్రమోహన్, మధుసూదన్, తంబా లు, సంతోష్ కు మార్, పురుషోత్తమాచారి, శ్రీనివాసులు, శిశుపాల్ రెడ్డి, రాజు, బాలయ్య, దశరథం ప్రభాకర్ అశోక్ రమేష్ చంద్రశేఖర్, సందీప్ హరికుమార్ మన్సూర్, అంజయ్య, ధనమంత్రి, అల్లాజి, మల్లేష్, శ్రీశైలం, స్వాతి, కృష్ణవేణి, జ్యోతి, జ్యోత్స్న, నిర్మల భారతి, అలివేల తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత



నవతెలంగాణ- ధన్వాడ

సంక్రాంతి పండగ సందర్భంగా పాతపల్లి కబడ్డీ టోర్నమెంట్‌నుగ్రామ సర్పంచ్ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ పాతపల్లి కబడ్డీ టోర్నమెంట్ విజేతగా మరికల్ టీం విజయం సాధించింది. రెండోస్థానంలో ధన్వాడ గంగాభవాని టీం నిలిచింది. టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీ ణ్‌రెడ్డిని ఆహ్వానించారు. మొదటి బహుమతి విజేతలకు రూ.10 వేలును ప్రవీ ణ్ రెడ్డి అందజేశారు. రెండో బహుమతి విజేత రాజేష్ రూ. 5వేలు అంద జేశా రు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ..యువత క్రీడలపై ఆసక్తిని పెం చిపొందించుకొని క్రీడల్లో రాణించిపేరు ప్రఖ్యాతులు సాధించాలన్నారు. గ్రామీ ణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి ఎప్పుడు ముందుంటానని తెలి పారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డికి, రాజేష్‌కు గ్రామస్తులు సత్కారం చేశారు.

' రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం '

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. గత ఏడున్నర సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ప్రమోషన్లు, నాలుగున్నర సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న బదిలీలు ఈ రెండు మూడు రోజుల్లో చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి అంగీకారం తెలిపడం హర్షనీయం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే నిరుపేద విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరంలో ఎలాంటి నష్టం జరగకూడదనే మంచి ఉద్దేశంతో ప్రమోషన్ బదిలీలు చేపట్టారని గుర్తుచేశారు. ఏప్రిల్ 22 వరకు ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలల్లోనే కొనసాగి, చివరి వర్కింగ్ డే రోజు రిలీవ్ అయ్యి కొత్త పాఠశాలలో జైన్ కావాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని టీఎస్ యూటీఎఫ్ సంఘం తరపున మేము సంపూర్ణంగా అంగీకరిస్తున్నారు అలాగే 317 జీవో వల్ల స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయలని గౌరవ ముఖ్యమంత్రిని కోరుకుంటూ, సంక్రాంతి పండుగ సందర్భంగా ఉపాధ్యాయులకు తీపి కబురు అందించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులకు, విద్యాశాఖ మంత్రిని ఇతర మంత్రివర్యులకు ,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ హర్షం ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.రామేశ్వరయ్య, కె.లింగమయ్య, వంగూరు మండల కమిటీ అధ్యక్షులు యం.నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి ఇ.జంగయ్య పాల్గొన్నారు.